**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14-06-2018.**

# కొట్లాట కేసులో నలుగురు నిందితులకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ 2018వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.16/2018 సెక్షన్ 323,341,506 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, అజిత్ సింగ్ నగర్‌కు చెందిన 1) మద్దు అరుణ్ కుమార్(44), 2) దేవర కొండల రావు(27), 3) షేక్ షఫీ(39), 4) దేవర రాంబాబు(45)కు ఈ రోజు అనగా ది.14.06.2018న 1వ అడిషన్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ కేదరేశ్వరి పేటకు చెందిన ఉయ్యాల నాగ తిరుపతి రావు గ్రంధి ట్రాన్స్ పోర్ట్ నందు డ్రైవర్‌గా పని చేస్తుండగా మూడు నెలల క్రితం అరుణ్ కుమార్ అను అతని ఐచర్ వ్యాన్ పైన డ్రైవర్‌గా పని చేసిన సమయంలో రాజమిండ్రి కిరాయికి వెళ్ళి వస్తుండగా టైర్లు పగలడం జరిగింది. ఆ విషయాన్ని ఓనరు గారైన అరుణ్ కుమార్‌కు చెప్పగా తనకు రావలసిన రూ.2000 ఇవ్వ కుండా అపివేయడం జరిగింది. సదరు రూ.2000 గురించి అరుణ్ కుమార్‌ను అడగగా తనను తిట్టడం జరిగింది. ది.07.01.2018వ తేది పై నలుగురు నిందితులు కేదరేశ్వరి పేట ఫ్రూట్ మార్కెట్ వద్ద ఉండగా వారు వచ్చి దుర్భాషలాడి చేతులతో కొట్టినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జి.రమేష్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, అజిత్ సింగ్ నగర్‌కు చెందిన 1) మద్దు అరుణ్ కుమార్(44), 2) దేవర కొండల రావు(27), 3) షేక్ షఫీ(39), 4) దేవర రాంబాబు(45)లు ఈ రోజు అనగా ది.14.06.2018న 1వ అడిషన్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమాన విధించడం జరిగింది.

---xx---